# రిస్క్ వద్దు... కారుకు ఓటు గుద్దు

-కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తప్పవు

-సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావు

7లో





మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం | 25 | నవంబర్ | 2023 | పేజీలు : 8

# తెలంగాణ సంపద దోపిడీ



హుస్నాబాద్,నవంబర్ 24, (మనం న్యూస్): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు నాడు మిగులు బడ్జెట్‌తో ఉంటే తొమ్మిదిన్న రేండ్ల పాలనలో సంపదనంతా కేసీఆర్ కుటుంబం దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విమర్శించారు. పట్టణ కేంద్రంలోని అమరుల స్థూపం వద్ద విజయభేరి సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హజరై ప్రసంగించారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబంలోనే ఉద్యోగాలు మిగతా 2లో..



- పెండింగ్‌లోనే ప్రాజెక్టులు
- సర్కార్ పోతేనే యువతకు నౌకర్లు
- దేశ సంపద అదానీకే
- ఆరు గ్యారంటీలు పక్కా అమలు
- బీఆర్ఎస్, బీజేపి, ఎంఐఎం ఒక్కటే
- తెలంగాణలో మహిళలకు రక్షణ లేదు
- హుస్నాబాద్‌కు మెడికల్ కళాశాల
- ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ



## జోరుగా గులాబీల ప్రచారం

-హరీష్‌రావుకు మద్దతుగా ఇంటింటికి

-భారీ మెజార్టీయే లక్ష్యంగా ప్రచారం జోరు



8లో

## పేద ప్రజల సంక్షేమానికే బీజేపి కృషి

- పార్టీ అనుయాయులకే డబుల్ ఇండ్లు ఇచ్చిన బిఆర్ఎస్
- రైతు రుణమాఫీలో బిఆర్ఎస్ విఫలం
- అగ్రవర్ణ పేదల కోసమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్
- దుబ్బాక బీజేపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, నవంబర్ 24, మనం న్యూస్: పేద ప్రజల సంక్షేమానికి కృషి చేసేది భారతీయ జనతా పార్టీ అని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి అభివృద్ధి సంక్షేమానికి బీజేపి పార్టీ పాటుపడు తుందని దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక మండలం పోతారం గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉప ఎన్నికల ముందు పోతారంలో గ్రామ



పంచాయతీ భవనం ఎలా ఉందో ప్రజలందరికీ తెలుసని, నేను గెలిచాకే గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేశానన్నారు. పేద ప్రజలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్‌రూమ్‌లు మిగతా 2లో..

# తెలంగాణ సంపద దోపిడీ



మొదటి పేజీ తరువాయి..

వచ్చాయని, యువతకు ఉద్యోగాలు రావాలంటే కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు పోవాలని ఆమె అన్నారు. స్వరాష్ట్రంలో యువతకు న్యాయం జరిగిందా.. ఉద్యోగాలు వచ్చాయా? విద్య, వైద్య రంగాల్లో మౌళిక వసతుల కల్పనలో మార్పు వచ్చిందా..పేదల గోడును పట్టించుకోకుండా ధనవంతుల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఒక్కరికైనా నిరుద్యోగ భృతి వచ్చిందా..?కేసీఆర్ కుటుంబానికి మాత్రం ఉద్యోగాలు, మంత్రి పదవులు వచ్చాయన్నారు. మన పిల్లలు కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంటే..పేపర్లు లీకవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న ప్రాజెక్టు నిర్మాణాల్లో అవినీతి జరిగిందన్నారు. అవినీతి సొమ్మును ప్రజల సంక్షేమం కోసం ఉపయోగిస్తే బాగుండేదన్నారు. మోదీ, కేసీఆర్ కలిసే ఉన్నారని ఆమె తెలిపారు. తెలంగాణ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యన జరుగుతున్నాయని తెలిపారు. ఢిల్లీలో బీజేపీకి బీఆర్ఎస్ మద్ధతు ఇస్తే, తెలంగాణలో బీఆర్ఎస్‌కు బీజేపీ మద్ధతు ఇస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు. వివిధ రాష్ట్రాల్లోని అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తున్న మజ్లిస్(ఎంఐఎం)..తెలంగాణకు వచ్చే సరికి కేవలం 9 స్థానాల్లోనే అభ్యర్థుల్ని నిలబెట్టిందన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక్కటేనని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదనంతా అదానీకే ఇస్తుందని ఆమె ఆరోపించారు. మా తండ్రి రాజీవ్‌గాంధీ చనిపోయినపుడు మాకు అండగా నిలిచింది పి.వి .నరసింహారావు అని వారి కుటుంబాన్ని ఎప్పుడు గుర్తు పెట్టుకుంటాం అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేసారన్నారు. గౌరవెల్లి, గండిపల్లి , తోటపల్లి రిజర్వాయర్‌లను ఎందుకు పూర్తి చేయలేదంటూ ఆమె ప్రశ్నించారు. భూసేకరణకు సంబంధించి పరిహారం అందిందా అంటూ ప్రజలను అడిగి ఆమె తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిన్న ముల్కనూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేసాడో చెప్పాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో భూనిర్వాసితుల నుండి భూమి లాక్కుంటుంటే శాసనసభ్యుడు మీకు అండగా ఎందుకు నిలవలేదన్నారు. పది సంవత్సరాలు మౌనంగా ఉండి ఇప్పుడు మళ్లీ ఓటు అడిగేందుకు ఏ మోహం పెట్టుకుని వస్తున్నాడంటూ ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో



చత్తీస్‌ఘడ్, కర్ణాటక, రాజస్థాన్‌లో రైతులకు రుణమాఫీ చేసామన్నారు. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్, బీజేపీ మరుగున పెడుతుందన్నారు. తెలంగాణలో మహిళలకు రక్షణ లేదని ఆత్యాచారాలు ఎక్కువ అవుతున్నా యని ఆమె మండిపడ్డారు. ఓవైసి ఎప్పుడూ రాహుల్ గాంధీని విమర్శిస్తార న్నారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు ప్రజలను ఆయన మమేకం చేసారన్నారు. కాంగ్రెస్ గెలుపును అడ్డుకోవడానికి ఈ మూడు పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవినీతిని మొత్తం కక్కిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇంచార్జీ మాణిక్ రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి పి.సి.విష్ణునాథ్, అసెంబ్లీ ఇంచార్జీ గోపినాథ్ ఫలని అప్పన్, హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, పిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆయా మండలాల అధ్యక్షులు బంక చందు, కంది తిరుపతిరెడ్డి, మంద ధర్మయ్య, నాయకులు అక్కు శ్రీనివాస్, చిత్తారి రవీందర్, తదితరులున్నారు.

**–6 గ్యారంటీలను అమలు చేస్తాం...**

కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలుచేస్తాం. మహిళల కోసం మహాలక్ష్మి యోజన కింద నెలకు రూ.2500చొప్పున వారి ఖాతాలో వేస్తాం. ఇల్లు లేని నిరుపేదలకు నిర్మాణానికి రూ.5 లక్షలిస్తాం. రూ.500కు గ్యాస్ సిలిండర్, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 24 గంటల ఉచిత కరెంటును అమలు చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే పంటలకు మద్ధతు ధర, కింటాల్ వరిధాన్యానికి రూ.500 బోనస్ అందజేస్తామన్నారు. చత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌లలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రుణమాఫీ చేసాయి. కర్ణాటకలోనూ మేమిచ్చిన హామీలు అమలు చేస్తున్నాం.

**–హుస్నాబాద్‌కు మెడికల్ కళాశాల............**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హుస్నాబాద్ ప్రాంతానికి మెడికల్ కళాశాల మంజూరీ చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. మెడికల్ కళాశాల రావడంతో ఇక్కడ యువతకు ఉద్యోగవకాశాలు మెరుగుపడుతాయన్నారు. మెడికల్ కళాశాల రావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.

**–స్టెప్పులేసిన పొన్నం.......**

వర్షం కారణంగా సభకు ప్రియాంక గాంధీ వస్తదో రాదో అన్న బాధతో హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ కన్నీటి పర్యంతమయ్యారు. కొద్ది సేపటికే హెలికాప్టర్‌లో ప్రియాంక గాంధీ వస్తుందని సమాచారం తెలియడంతో కాంగ్రెస్ నాయకులతో ఆయన స్టెప్పులేసి కార్యకర్తల్లో జోష్ నింపారు.







# పేద ప్రజల సంక్షేమానికే బీజేపి కృషి

మొదటి పేజీ తరువాయి..

కూడా గెలవక ముందు పూర్తి కాలేదని, తాను గెలిచాకే వాటిని పూర్తి చేశానని, కానీ కొంతమంది నాయకులు ఇండ్లు లేనిరుపేద లకు దక్కాల్సిన డబుల్ బెడ్‌రూమ్‌లు వారు వేరే పార్టీలో తిరుగుతున్నారనే నేపథ్యంలో వారికి ఇవ్వకుండా ఇండ్లు ఉన్న వారికే డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వడం బాధాకరమ న్నారు. ఐదేళ్లకోసారి ఎన్నికలు వస్తాయని, పని చేసే వారెవరో, మాటలు చెప్పే వారెవరో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. అర్హులకు దక్కాల్సిన ప్రభుత్వ పథకాలను రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు ఇవ్వాలే తప్ప ప్రభుత్వ పథకాల్లో రాజకీయాలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. కరోనా కష్టకాలంలో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి రెండు కరోనా టీకాలను ఉచితంగానే ఇచ్చిందని, రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యాన్ని కూడా నేటి వరకు ఉచితంగానే పంపిణీ చేసిందన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేసేది భారతీయ జనతా పార్టీయే అని, రాష్ట్ర ప్రభుత్వం వరిధాన్యాన్ని మేమే కొంటున్నామని గొప్పలు చెప్తుందని, ప్రతి గింజను మద్ధతు ధరతో కొనుగోలు చేసేది కేంద్ర ప్రభుత్వమే అన్నారు.నేడు వరి ధాన్యాన్ని రూ.2200 మద్ధతు ధరతో కొనుగోలు చేస్తున్నామని, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే వరి ధాన్యానికి రూ. 3100 మద్ధతు ధరతో కొనుగోలు చేస్తామన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించినపుడే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు.





కేంద్ర ప్రభుత్వం ప్రతి యూరియా, డిఏపిపై రెండు వేల పై చిలుకు సబ్సిడీ అందిస్తుందన్నారు. రైతులకు ఏక కాలంలో లక్ష రుణమాఫీ చేస్తామన్న ఈ ప్రభుత్వం ఇంత వరకు రుణమాఫీ చేయలేదని, ఎందుకు చేయలేదో రైతులకు సమాధానం చెప్పాలన్నారు. ఈ ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి గ్రామంలో ఇచ్చినట్లు పది లక్షల రూపాయలు ప్రతి గ్రామానికి కూడా అందించాలన్నారు. పోతారం గ్రామంలో పెద్ద పెద్ద నాయకులున్నారని, వారు మాటలకే తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. నేను గెలిచాకే ఇక్కడి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. గ్రామాల్లో అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు తప్ప రాష్ట్ర నిధులు ఏమీ లేవన్నారు. బీజేపి ప్రజల ప్రేమాభిమానాలతోనే గెలిచింది తప్ప క్వాటర్లు, బీరు, బిర్యాణీలు పంచి కాదన్నారు. కక్ష్యపూరితంగా ఏ ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలను బీజేపి ఆపలేదని, అందరికీ సమన్యాయం అందించడమే బీజేపి లక్ష్యమన్నారు. అగ్రవర్ణ పేదల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను కల్పించిందన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం కేంద్ర కేబినెట్‌లో బిసిలకు 27 మందికి మంత్రి పదవులిచ్చిందన్నారు. అలాగే ఒక దళితున్ని రాష్ట్రపతిని చేసిన ఘనత కూడా బీజేపికే దక్కుతుందన్నారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులని, ఎవరు అభివృద్ధి చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించుకోవాలని, మరొక్కసారి కమలం గుర్తుపై ఓటేసి గతంలోకంటే ఎక్కువ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ దూలం వెంకట్ గౌడ్, బూత్ అధ్యక్షుడు నవీన్, నాయకులు ప్రశాంత్, కాశీ, నీలంరెడ్డి, దుర్గయ్య, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాకలో కమల వికాసం ఖాయం

### -గడప గడపకు అపూర్వ స్పందన

### -బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు సుంకోజు ప్రవీణ్



దుబ్బాక టౌన్, నవంబర్ 24, మనం న్యూస్ః దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బీజేపి పార్టీ ప్రచారంలో ముందంజలో కొనసాగుతుందని, ప్రజలు బీజేపికి బ్రహ్మరథం పడుతున్నారని బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు సుంకోజి ప్రవీణ్ అన్నారు. శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు మూడు సంవత్సరాలలోనే దుబ్బాకను అభివృద్ధి దిశగా నడిపించారని, మరసారి గెలిపించి ఐదు సంవత్సరాలు అవకాశం ఇస్తేచ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా బీజేపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గెలిచిన మూడేళ్లలోనే వంద పడకల ఆసుపత్రి, ఐఓసి భవనం, ఐటిఐ కళాశాల భవనం, నూతన బస్టాండ్‌తోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, మరోసారి దుబ్బాక ఎమ్మెల్యేగా రఘునందన్‌రావును కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి, మల్లుగారి రమణారెడ్డి బెజ్జంకి సప్తగిరి, కిష్టమ్మగారి వెంకట్‌రెడ్డి, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపద్బాంధవులకు నేషనల్ అవార్డు

చిన్నకోడూరు, నవంబర్ 24, మనం న్యూస్ః ఆపద సమయంలో సమాచారం ఇవ్వగానే మేమున్నామంటూ ప్రాణాలు కాపాడే ఆపద్బాంధవులు 108 సిబ్బంది. ఎంతటి విపత్కర పరిస్థితుల్లో అయినా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడే 108 సిబ్బంది అందించిన సేవలను గుర్తించి నేషనల్ సేవియర్ అవార్డును అందించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గత ఏప్రిల్ 5న రంగనాయక సాగర్‌లో పనులు చేసుకునే ప్రేమ్‌నాథ్ యాదవ్, కవిత కుమారి దంపతుల కుమార్తె సుబ్బలక్ష్మి (23 రోజులు) కి స్నానం చేయిస్తున్న సమయంలో నీళ్లు మింగి అపస్మారక స్థితికి చేరుకోగా స్థానికులు 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది ఈఎంటి అశోక్, పైలెట్ వెంకట్‌లు ఘటనా స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న పసికందుకు సిపిఆర్ చేసి ప్రాణాలు రక్షించారు. ఆపద సమయంలో వెంటనే స్పందించి ప్రాణాలు రక్షించిన అశోక్, వెంకట్‌లకు నేషనల్ అవార్డు జి.వి.కె. సంస్థ ఛైర్మన్ డా. జి.వి.కె. కృష్ణారెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లో అవార్డును అందించారు. తాము అందించిన సేవలకు పాప ప్రాణాలు దక్కడం, సేవలను గుర్తించి అవార్డు అందించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.





## అభివృద్ధి నాయకుడు కేసీఆర్‌కే జై

ములుగు, నవంబర్ 24, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గాన్ని గత ప్రభుత్వాల్లో చేయని విధంగా తొమ్మిదేళ్లలోనే అపూర్వ రీతిలో అభివృద్ధి చేసిన సీఎం, గజ్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌కే ప్రజలు జై కొడుతున్నారని జెడ్పిటిసి నర్సంపల్లి జయమ్మ అర్జున్ గౌడ్ అన్నారు. శుక్రవారం ములుగు మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం శిశువు గర్భంలో ఉన్నప్పటి నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కావున ప్రజలంతా తమ ఓటును బిఆర్ఎస్‌కే వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయం

### సర్పంచ్ నర్సింలు, ఎంపిటిసి బాబు



ములుగు, నవంబర్ 24, మనం న్యూస్ః నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మూడవసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ములుగు మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి గ్రామ సర్పంచ్ అన్నబోయిన నర్సింలు, ఎంపిటిసి లింగారి బాబు అన్నారు. శుక్రవారం వారు గజ్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌కు మద్దతుగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయన్నారు. వారంతా నేడు బిఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీలు చెప్పే మాయమాటలకు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ప్రజలంతా అభివృద్ధి చేసే నాయకుడు సీఎం కేసీఆర్‌నే కోరుకుంటున్నారన్నారు. ఈసారి ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూపల్లి ఎల్లమ్మ, మాజీ సర్పంచ్ జూపల్లి నర్సింలు, గ్రామ కమిటీ అధ్యక్షులు నారారి, బిఆర్ఎస్ పారీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలకు అండగా సీఎం కేసీఆర్

### -నిర్వాసితుల త్యాగాలు ఎనలేనివి

### -ఎన్నికల ప్రచారంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, నవంబర్ 24, మనం న్యూస్ః ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ నిలుస్తారని, అధైర్యపడవద్దని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వేములఘాట్ పల్లె పహాడ్, ఎర్రవల్లి గ్రామాల్లో సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులతో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు కదలగా ప్రజలంతా వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ కాలనీలో 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా పది శాతం పనులు అతి త్వరలో పూర్తవుతాయని భరోసా ఇచ్చారు. సీఎం కేసీఆర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలకు అండగా ఉంటారన్నారు.అ తి త్వరలో అన్ని గ్రామాల ప్రజల సమస్యలు తీరిపోతాయన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజల త్యాగాలు





మరువలేనివన్నారు. గత దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు రూ. 6 లక్షలకు రూ.12 లక్షలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి విస్మరించారని మండిపడ్డారు. ఓట్ల కోసం మల్లన్న సాగర్ నిర్వాసితులను ఓట్లను వేయించుకొని కేంద్ర ప్రభుత్వం నుండి నయా పైసా కూడా తీసుకురాలేదన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే బీజేపి నాయకులు మాటలు చెప్తున్నారన్నారు. కాళేవ్వరం ప్రాజెక్టుపై ఎక్కడైనా చర్చకు సిద్ధమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా కేంద్రంలోని మోడీ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకుఅండగా సీఎం కేసీఆర్ ఉన్నారని, ప్రజలు అధైర్యపడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వేములఘాట్ సర్పంచ్ ఎల్లం, పల్లెపహాడ్ సర్పంచ్ నంద్య, ఎర్రవల్లి సర్పంచ్ ఆకారం బాలమణి, ఉప సర్పంచ్‌లు బాలకిషన్, నాగరాజు, రాజు, ఎంపిటిసి మల్లేశం, మాజీ సర్పంచ్‌లు నగేష్, నరసింహారెడ్డి, రామ్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాములు, మాజీ సర్పంచ్ మల్లేశం, కనకయ్య, నరేష్, కనకయ్య గౌడ్, శివ, ఆర్ అండ్ ఆర్గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## దుబ్బాకపై కాషాయ జెండా ఎగురడం ఖాయం

### బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు



మిరుదొడ్డి, నవంబర్ 24, మనం న్యూస్ః దుబ్బాకలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన అనంతరం విలేక ర్లతో మాట్లాడుతూ బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో నియోజక వర్గాన్ని అభివృద్ధిలో వెనుకంజలో ఉంచిందన్నారు. సిద్దిపేట, గజ్వేల్ తరహాలో అభివృద్ధి చేస్తానన్న మంత్రి హరీష్‌రావు దుబ్బాకపై సవతి తల్లి ప్రేమ చూపించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ప్రశ్నించే గొంతుకగా నిలుస్తున్న దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని వేడుకున్నారు.

ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యం కుదుట పడడం పట్ల

## మసీదులో ప్రార్థనలు



మిరుదొడ్డి, నవంబర్ 24, మనం న్యూస్ః కత్తి పోటుకు గురైన దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావడంతో మండల పరిధిలోని అల్వాల గ్రామంలోని మసీదు లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి పోలీస్‌రాజులు, కో ఆప్షన్ సభ్యులు హైమద్ మాట్లాడుతూ కత్తి దాడిలో గాయపడిన కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రజల ఆశీస్సులతో కోలుకోవడంతోపాటు దుబ్బాకలో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవాలని ప్రార్థించడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. మైనార్టీలు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జహంగీర్, నజీర్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్రసాద్, గణేష్, నితిన్, సాదక్, ఉపేందర్, రంజిత్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

బిఆర్ఎస్ నాయకులు




మిరుదొడ్డి, నవంబర్ 24, మనం న్యూస్ః బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిఆర్ఎస్ జిల్లా నాయకులు గొల్ల రాములు, సత్తు బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. కావున ప్రజలు ఆలోచించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలుముల స్వామి, ఎలుముల శేఖర్, పసులకాడి తిరుపతి, అయ్యోరి లింగం, నంద్యాల అంజిరెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.

## జోరందుకున్న ఇంటింటి ప్రచారం



మెదక్/నిజాంపేట, నవంబర్ 24, మనం న్యూస్ః ఎన్నికల ఇంటింటి ప్రచారంలో భాగంగా నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. బిఆర్ఎస్ నుండి పద్మా దేవేందర్‌రెడ్డిని హ్యాట్రిక్ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నగేష్ యాదవ్, వెంకటస్వామి గౌడ్, నాని, కిషన్, శ్రీనివాస్, మల్లయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సకల జనుల సంక్షేమానికి బీజేపి కృషి

-నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో బిఆర్ఎస్ విఫలం

-బీజేపి అధికారంలోకి వస్తే 01వ తేదీనే ఉద్యోగులకు జీతాలు

-దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు

దుబ్బాక/తొగుట, నవంబర్ 24, మనం న్యూస్ః సకల జనుల సంక్షేమానికి కృషి చేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బీజేపి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం తొగుట, తుక్కాపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్మించాక చేప పిల్లలు విడుదల చేయాలని రెండున్నర సంవత్సరాలు పోరాటం చేస్తే రెండు నెలల క్రితం చేప పిల్లలు విడుదల చేసిందని, ఈ ప్రాంత ముదిరాజ్‌లకు మత్స్యకార సహకార సంఘం ఏర్పాటు చేయాలని పోరాటం చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజానీకానికి చేసిందేమీ లేదన్నారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడేది బీజేపి పార్టీ అని, రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి వస్తే క్వింటాల్ ధాన్యాన్ని రూ.3100కు కొనుగోలు చేస్తుందన్నారు. మంత్రి హరీష్‌రావు తొగుట మండలానికి చేసింది ఏమీ లేదన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పదేళ్లు ఎంపిగా ఉన్న ఒక్క రూపాయి నిధులు కూడా ఈ ప్రాంతానికి నిధులు ఇవ్వలేదని, నేడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తూ అభివృద్ధి చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పేద ప్రజలకు అండగా ఉండేది బీజేపి అన్నారు. కరోనా కష్టకాలంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఉచితంగా రెండు కరోనా టీకాలు వేసిందని, రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇచ్చిందన్నారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసమే కృషి చేస్తుందన్నారు.





50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ఒక్కరిని కూడా బిసి ముఖ్యమంత్రి చేయలేదని, కానీ నేడు బీజేపి అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన పార్టీ బీజేపి అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఈ ప్రభుత్వం మోసం చేసిందని, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా 1వ తేదీకి జీతాలు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి రాగానే 1వ తేదీనే జీతాలు ఇస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నారు. బిసిబంధు పేరుతో ఈ ప్రభుత్వం మోసం చేసిందని, కేవలం గ్రామానికి ఇద్దరికి మాత్రమే బిసి బంధు ఇచ్చిందన్నారు. దళితులకు దళితబంధు ఇస్తానని చెప్పి దుబ్బాక నియోజకవర్గంలో ఎంత మందికి దళితబంధు ఇచ్చారో ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. చింతమడకలో ఇంటికి రూ.10 లక్షలు ఇచ్చిన సీఎం కేసీఆర్ దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు రూ. 10 లక్షలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే అది బీజేపితోనే సాధ్యమని, 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిక్కుడు చంద్రం, విభీషణ్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పెనను ఆపలేరు

-నిరంకుశ పాలనకు వ్యతిరేకం

-గౌడన్న బీమా తరహా అందరికీ బీమా

-బిఎస్పీ అభ్యర్థి చక్రధర్‌గౌడ్

సిద్దిపేట, నవంబర్ 24, మనం న్యూస్ ప్రతినిధిః నిశ్శబ్దంగా ఉన్న ఉప్పెన ఎగిసిపడే సమయం ఆసన్నమైందని, దానిని ఎవరూ ఆపలేరని బిఎస్పీ అభ్యర్థి చక్రధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు చిన్నకోడూరు మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ దొరల గడీల పాలనకు చరమగీతం పాడేందుకు బహుజనులంతా ఒక్కటవుతున్నారన్నారు. పెన్షన్‌ల పేరుతో వృద్ధులకు ఆసరాగా ఉంటున్నామని చెబుతున్న ప్రభుత్వం ఎన్నో చదువులు చదువుకొని నోటిఫికేషన్‌లు వేయక, ఉద్యోగాలు భర్తీ చేయక నిరుద్యోగులుగా ఉంటున్న వారి పరిస్థితి ఏంటన్నారు. నోటిఫికేషన్‌ల లోపాల మూలంగా చావులకు గురైతే కూడా ఎగతాళి చేస్తారా అని ప్రశ్నించారు. తన





వెంట వచ్చేందుకు ఎంతో మంది ప్రస్తుతం భయపడుతున్నారని, ఓటు రూపంలో వారి కసినంతా తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వమూ చేయని విధంగా సొంత ఖర్చుతో గౌడ కుటుంబాలకు గౌడన్న బీమా పేరుతో రూ.5 లక్షల బీమా చేయించానని, రాబోయే రోజుల్లో అన్ని కులాలకు అండగా ఉంటానన్నారు. 18 ఏండ్లుగా సిద్దిపేటలో సాగుతున్న అరాచక పాలనకు విముక్తి లభించబోతుందని, ప్రచారానికి వెళ్తుంటే జాగ్రత్త అని పోలీసులు హెచ్చరిస్తున్నారు... మీ కోసమే వచ్చా... అందరి బతుకులు మార్చేందుకే నేనున్నా. రాళ్లతో కొట్టినా, ఇబ్బందులు పెట్టినా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఆడపిల్ల పెళ్లి చేయాలంటే తల్లి పుస్తెలమ్ముకునే పరిస్థితి ఉందని, తనకొక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఆడపిల్ల పెళ్లికి సొంతంగా లక్ష రూపాయలు ఇస్తానన్నారు. ఒకనాడు ఏమీ లేకుండా సిద్దిపేటకు వచ్చిన ప్రస్తుత బడా నేతకు రూ. 60 వేల కోట్ల ఆస్తి ఎక్కడిదన్నారు. ఇబ్బందులు పడుతున్నాం... అండగా ఉండండి... అని అందరూ అంటున్నారు. అందరం కలిసి దొర గడీలను మూసేద్దామన్నారు.

## గుండె గుండె ఒకటి చేస్తాం...

# దేడ్ లాఖ్ సా(ధే)ధిస్తాం



**-గులాబీ తోటలా మారిన కోడూరు**

**-కల్లబొల్లి కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు**

**-చిన్నకోడూరులో బిఆర్ఎస్ రోడ్ షో**



చిన్నకోడూరు, నవంబర్ 24, మనం న్యూస్: గులాబీ జెండాలతో, హరీష్‌రావు పాటలతో చిన్నకోడూరు గుబాళించింది. గుండె గుండె ఒకటి చేస్తం.. పక్కాగా దేడ్ లాఖ్ సాధిస్తామంటూ పార్టీ శ్రేణుల డాన్స్‌లతో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక ఎల్లమ్మ దేవాలయం నుండి గాంధీ మీదుగా మర్రిచెట్టు వద్దకు చేరుకున్న రోడ్డు షో అనంతరం పార్టీ కార్యదర్శి రాధాకృష్ణశర్మ, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు మాట్లాడారు. నేటి రోడ్డు షోకు మంత్రి హరీష్‌రావు హాజరవుతున్నాడని మండల వ్యాప్తంగా ఐదు వేల మంది పై చిలుకు జనాభా హాజరయ్యారు. బోనాలు, కోలాటం, డప్పు చప్పుళ్ల మధ్య గజమాలతో ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రజలంతా సిద్ధమవ్వగా వాతావరణం అనుకూలించకపోవడంతో కార్యక్రమానికి హాజరుకాలేకపోయారన్నారు. గడపలో సంక్షేమం, గడప ముందు అభివృద్ధి చూసి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఏ ఆపద ఉన్నా నేనున్నానంటూ భరోసానిచ్చే మంత్రి హరీష్‌రావును మరువద్దని, ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే నాయకుడు దొరకడం మన అదృష్టమన్నారు. ప్రతి ఎన్నికలకుహరీస్‌రావు మెజార్టీ పెరుగుతూ వస్తుందని, గతంలో లక్ష 18 వేల పై చిలుకు మెజార్టీ వచ్చిందని, ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తు మీద ఓటేసి మనందరికీ అడిగిన పని చేసే హరీష్‌రావుకు లక్షా యాభై వేల పై చిలుకు మెజార్టీ అందివ్వాలని కోరారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఏ రైతన్న బాధపడొద్దనే ఉద్దేశంతో రోజుకు 18 గంటలు కష్టపడి రంగనాయక సాగర్‌ను పూర్తి చేసి బీడువారిన భూములకు గోదావరి జలాలు అందించిన ఘనత హరీష్‌రావుదన్నారు. అభివృద్ధిలోనే కాకుండా అన్ని రంగాల్లో సిద్దిపేట రాష్ట్రానికి తలమానికంగా మారి యావత్ దేశానికే దిక్సూచిలా మారిందన్నారు. నిరంతరం మన మధ్య ఉండే నాయకుడు కావాలో, ఎన్నికలప్పుడు వచ్చే మాయదారి మనుషులు కావాలో మీరే తేల్చుకోవాలంటూ ప్రజలను అడిగారు. పండుగైనా, చావైనా తెలియగానే గడపలో అడుగు పెట్టే మంత్రి హరీష్‌రావు మనందరి ఆప్తుడని, మన మనిషికి మంచి బహుమానంగా ఓట్లను అందిద్దామన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెసోళ్ల కథలు నమ్మొద్దని, కాంగ్రెస్ వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు చాలని చెప్తుందన్నారు. కాంగ్రెస్ మాటలు వింటే వ్యవసాయం మళ్లీ మునుపటి కథే అవుతుందని, రైతన్న అరిగోస పడే అవకాశం కాంగ్రెస్‌కు ఇవ్వద్దన్నారు. కార్ణాటకలో ఉత్తుత్తి హామీలిచ్చి అక్కడి ప్రజలను మోసం చేసినట్టుగానే తెలంగాణ ప్రజలను కూడా మోసం చేయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందన్నారు. అభివృద్ధి అంటే బిఆర్ఎస్, బిఆర్ఎస్ అంటే అభివృద్ధి అని, కారు గుర్తును మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు పంపరి కనకయ్య, సొసైటీ చైర్మన్‌లు సదానందం, కనకరాజు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



### ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా

## ఇంటింటి ప్రచారం

**-మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్**

**-సర్పంచ్ పూజిత వెంకట్‌రెడ్డి**



దౌల్తాబాద్, నవంబర్ 24, మనం న్యూస్: దుబ్బాక బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఈసారి దుబ్బాకలో కారు గెలుపే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ పూజిత వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచిన సీఎం కేసీఆర్ మరోసారి ముచ్చటగా ముఖ్యమంత్రి చేసే బాధ్యత మనదే అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు టీ స్టాల్ వద్ద కార్యకర్తలకు టీ అందించారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మోహన్, బాలసరస్వతి, బిఆర్ఎస్ యూత్ నాయకులు నర్ర రాజేందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం



**-పోలింగ్ సరళి నిశితంగా పరిశీలించాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్**



సంగారెడ్డి, నవంబర్ 24, మనం న్యూస్: ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు పూర్తి నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాల్లో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలించడానికి నియమించబడ్డ మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సింగ్లా, పవన్ కుమార్, నజీమ్ జై ఖాన్‌లు హాజరై వారికి పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల సంఘం నిబంధనలు తూచ తప్పకుండా అమలయ్యేలా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్‌కు సంబంధించి ప్రతి అంశంపై మైక్రో అబ్జర్వర్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగలుగుతా రన్నారు. పోలింగ్ రోజు నిబంధనలకు అనుగుణంగా మాక్‌పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, తదనంతరం చేపట్టిన పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదరశకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలన్నారు. టెండర్, ఛాలెంజ్ ఓటింగ్‌లు జరిగితే వాటి వివరాలు నమోదు చేసుకోవాలని, పోలింగ్ ప్రారంభం నుండి పూర్తయ్యే వరకు అన్ని అంశాలను గమనిస్తూ ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. సాయంత్రం ఐదు గంటల్లోపు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన ఓటర్లు మిగిలి ఉంటే వారిని ఓటేసేందుకు అనుమతించాలని సూచించారు. అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండి సంబంధిత నివేదికలను సకాలంలో అందించాలన్నారు. పోలింగ్‌కు 90 నిమిషాల ముందు మాక్‌పోలింగ్ తప్పకుండా జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు ఎన్నికలు జరిగేలా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి విధులను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు, డిఆర్ఓ నగేష్, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్ కృష్ణ, కుమార్, మైక్రో అబ్జర్వర్లు తదితరులు ఉన్నారు.

# నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడాలి



జగదేవ్‌పూర్, నవంబర్ 24, మనం న్యూస్ః రాష్ట్రంతోపాటు గజ్వేల్‌లో నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందని బీజేవైయం మండల అధ్యక్షులు గుర్రం శ్రీధర్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని పలుగుగడ్డ, నాభినగర్, పీర్లపల్లి గ్రామాలకు చెందిన పలు పార్టీలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేంందర్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు పెద్ద సంఖ్యలో వృసత్తంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. భారీ మెజార్టీ కోసం కృషి చేయాలని, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. గజ్వేల్ ప్రజలకు ఎమ్మెల్యేను కలిసే అదృష్టం లేకుండా పోయిందన్నారు. బాధలు చెప్పుకోవడానికి ప్రస్తుతం నేను ఉన్నానన్నారు. ప్రతి కార్యకర్తకు అంగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, రాజు, సాయిలు, బింగి శేఖర్, గుర్రాల అర్జున్, ఎర్ర బాల్‌రాజు, గువ్వ ప్రవీణ పిట్టల వెంకటేష్, చెక్కల కృష్ణ, సాయికుమార్, అనిల్, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

–దౌలాపూర్‌లో... బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆయన కోడలు నితిన్ క్షమిత మండల పరిధిలోని దౌలాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. బీజేపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ గజ్వేల్‌కు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈసారి గ జ్వేల్ అభ్యర్థిగా తనను గెలిపించుకుంటామన్నారు. బీజేపి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ముదిరాజ్ నాయకులు హేమ సురేష్, స్థానిక నాయకురాలు మంజే నర్సమ్మ





ఆధ్వర్యంలో ప్రచారం నిరన్వహించి మాట్లాడారు. ప్రజల ఆదరణ చూస్తుంటే ఈటల రాజేందర్ గెలుపు ఖాయంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఈసారి ఇంటికి పంపడం ఖాయమన్నారు. బీజేపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిసి వ్యక్తి సీఎం అవుతారన్నారు. కావున ప్రజలంతా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కుడిక్యాల రాములు, జిల్లా కార్యదర్శి శంకు కుమార్, మనోహర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు బీమరి గణేష్, స్వామి, నాగరాజు, ముదిరాజ్ సంఘం నాయకులు సురేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మా కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు



### -కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ

సిద్దిపేట రూరల్, నవంబర్ 24, మనం న్యూస్ః ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల బరిలో ఎవరైనా పోటీ చేసే హక్కు ఉందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడులకు పాల్పడితే ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే బిఆర్ఎస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని, తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వాహనాలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. దీనిపై ఎన్నికల అధికారులు, పోలీసులు స్పందించి వెంటనే దాడులకు పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్ని దాడులు చేసినా అంతిమ తీర్పు ప్రజలదే అన్నారు. ఈ కార్యక్రమంలో కలీమొద్దీన్, హర్షద్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## 3 కోట్ల 20 లక్షల అక్రమ నగదు పట్టివేత

### -జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్



సిద్దిపేట రూరల్, నవంబర్ 24, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టలలో ఇప్పటి వరకు 3 కోట్ల 20 లక్షల విలువైన నగదు, రెండున్నర లక్షల లీటర్ల అక్రమ మద్యంను, 300 కిలోల గంజాయిని పట్టుకొని సీజ్ చేసినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## ఏపిజివిబిలో ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌పై బీమా అందజేత




దుబ్బాక, నవంబర్ 24, మనం న్యూస్ః దుబ్బాక మండలం ఏపిజివిబి చిట్టాపూర్ బ్రాంచ్ నుండి వేయి రూపాయల ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌తో రూ.20 లక్షల ప్రమాద బీమాను సంబంధిత కుటుంబానికి అధికారులు అందించారు. ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ వారు బ్రాంచ్‌లో ఒక్కొక్కరి చొప్పున రూ. 20 లక్షల మొత్తం ఐదుగురికి కోటి రూపాయలు చిట్టాపూర్ బ్రాంచ్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిజివిబి రీజనల్ మేనేజర్ ఉదయ్, సీనియర్ మేనేజర్ ఆపరేటర్ కత్తి శ్రీనివాస్, ఎస్‌బిఐ జనరల్ ఆర్ఎస్ఎం సురేందర్, జనరల్ సిఎస్ఎం జిలాని, ఐఆర్ఐఏక్ జిల్లా మేనేజర్ శంకర్, ఛానెల్ మేనేజర్ వెంకటేష్ మోతె, సర్పంచ్, బ్యాంక్ స్టాఫ్ పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకు పుస్తెమట్టెలు అందజేత



జ కొండపాక, నవంబర్ 24, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామానికి చెందిన గుర్రాల శ్రావణి వివాహ నిమిత్తం సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్యలు పుస్తెమట్టెలు అందజేశారు. గుర్రాల చంద్రం కనకవ్వ కూతురు శ్రావణి వివాహానికి సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య కుటుంబానికి అండగా నిలిచి పుస్తెమట్టెలు అందించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు రాచకొండ మూపాల్, ఎలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రిస్క్ వద్దు... కారుకు ఓటు గుద్దు

నంగునూరు, నవంబర్ 24, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవని మంత్రి హరీష్‌రావు అన్నారు. వుక్రవారం రాత్రి మండల కేంద్రమైన నంగునూరులో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. మన కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలన్నారు. మన నియోజకవర్గమే కాకుండా చుట్టుపక్కల నియోజకవర్గాల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించమని కోరాలని కోరారు. ఎన్నికల కమీషన్ అనుమతి ఇస్తే రైతు రుణమాఫీ చేస్తామని, లేదంటేడిసెంబర్ 3 తర్వాత సీఎం కేసీఆర్ అవుతాడని, మొదటగా రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల కోసం అహర్నిశలు పాటుపడే ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. నర్మెట గ్రామంలో పామాయిల్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి కాలువల ద్వారా సాగునీరు అందించడంతోపాటు నంగునూరు చుట్టుపక్కల ఫోర్ లేన్ రోడ్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య, పిఏసిఎస్ ఛైర్మన్‌లు కోల రమేష్ గౌడ్, మహిపాల్‌రెడ్డి, సీనియర్ ఆయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకట్‌రెడ్డితోపాటు సంగుపురేందర్ తదితరులు పాల్గొన్నారు.







## గజ్వేల్‌లో ఈటల రాజేందర్‌దే గెలుపు



జగదేవ్‌పూర్, నవంబర్ 24, మనం న్యూస్: ఎవరెన్ని కుట్రలు చేసినా గజ్వేల్‌లో ఈటల రాజేందర్ గెలవడం పక్కా అని బోనగిరి శ్రీనవాస్ అన్నారు. జగదేవ్‌పూర్, దౌలాపూర్, నాభినగరం, గొల్లపల్లి, మునిగడప, బల్జిగూడెం గ్రామాల్లో ఆయా కుల సంఘాల నయకులతో కలిసి రాజేందర్ గెలుపుకు మద్ధతుగా ప్రచారం నిర్వహించారు. తండ్రి, కొడుకులు దోచుకోవడానికి బిఆర్ఎస్‌పార్టీగా పేరు మార్చుకున్నారని బోనగిరి శ్రీనివాస్ నేత అన్నారు. కేసీఆర్ కుటుంబానికి అప్పనంగా వచ్చే సందప ఖజానా రెండు చేతులతో అందినకాడికి దోచుకుంటున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తే అనవసర కేసులు పెట్టి దోషులుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ చేస్తున్న మోసాలకు త్వరలోనే గజ్వేల్ ప్రజలు సరైన సమాధానం చెప్తారన్నారు. గజ్వేల్‌లో ఈసారి బీజేపి అభ్యర్థి రాజేందర్ గెలుపు ఖాయమన్నారు.



ప్రశాంత వాతావరణంలో

## ఎన్నికలు నిర్వహించాలి

### -త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 24, మనం న్యూస్: ఈనెల 30న జరిగే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్ అన్నారు. శుక్రవారం కేంద్ర బలగాలు, పోలీస్ బలగాలతో కలిసి వెల్కటూరులో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించిన వజ్రాయుధమని, ప్రతి ఒక్కరు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునేందుకు ఇది మంచి అవకాశమన్నారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినట్లయితే 87126 67100 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

## బీజేపికి ఒక్క అవకాశం ఇవ్వండి

### అభివృద్ధి చేసి చూపిస్తాం: బీజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి



సిద్దిపేట రూరల్, నవంబర్ 24, మనం న్యూస్: సిద్దిపేటలో మార్పు తేవాలని, ఒక్కసారి బీజేపికి అవకాశం ఇవ్వాలని సిద్దిపేట నియోజకవర్గ బీజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలను కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మోహిన్‌పుర వెంకటేశ్వర దేవాలయ పరిధిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ బీజేపికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రోజు శివకుమార్, బోగి శ్రీనివాస్, నిమ్మల దేవేందర్, మోత్కు శ్రీను, తాటికొండ శ్రీనివాస్, సాయి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ వినియోగం

### -నేటి వరకు వినియోగించుకున్న 1875 మంది

సిద్దిపేట, నవంబర్ 24, మనం న్యూస్ ప్రతినిధి: ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తూ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఓటు హక్కు కలిగి ఉన్న 1875 మంది ప్రభుత్వ ఉద్యోగులు 23వ తేదీ సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఓటు ఉండి ఇతర జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 2101 మంది ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా ఎన్నికల అధికారి ద్వారా పని చేస్తున్న జిల్లా కలెక్టర్లకు పోస్టల్ బ్యాలెట్లను పంపించినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్న వారు శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఓటు వేయాలని తెలిపారు.

# జోరుగా గులాబీల ప్రచారం

సిద్దిపేట, నవంబర్ 24, మనం న్యూస్: సిద్దిపేట పట్టణంలో బిఆర్ఎస్ ప్రచారం రోజురోజుకు జోరందుకుంటుంది. పట్టణంలోని ఆయా వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హరీష్‌రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు పట్టణంలోని 8వ వార్డులో కౌన్సిలర్ వరాల కవిత సురేష్, 3వ వార్డులో కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కష్టమొచ్చినా సొంత కుటుంబంగా భావించే హరీష్‌రావును నిండు మనసుతో దీవించడమే కాకుండా రికార్డుమెజార్టీతో గెలిపించాలన్నారు. అభివృద్ధిలో సిద్దిపేటను ఐకాన్‌గా మార్చడమే కాకుండా రోజుకు 18 గంటలు పని చేస్తున్న హరీష్‌రావుకు కృతజ్ఞతలు చెప్పుకునే సమయం







ఆసన్నమైందన్నారు. నాడు ఎట్లుండే సిద్దిపేట నేడు ఎట్లయిందో ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-మైనార్టీల మద్దతు**

ముస్లింల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న హరీష్‌రావుకు అండగా నిలుస్తున్నామని మైనార్టీ నాయకులు బాబ్జానీ, ఆజామ్ మొయిజ్‌లు తెలిపారు. శుక్రవారంనాడు సిద్దిపేటలోని హరీష్‌రావు నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మద్దతు ప్రకటిస్తూ అభివృద్ధి నాయకుడికే అండగా ఉంటామన్నారు. ఎప్పటికప్పుడు మైనార్టీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపడమే కాకుండా ఏ అవసరం ఉన్నా వెనువెంటనే స్పందిస్తున్న నాయకుడికి అండగా



ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆసిఫ్, షౌకత్, అజీజ్, లైక్, ముక్తార్, జాఫర్, అయాన్ బాబు, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.





